ఆలయ కాంప్లెక్స్ షట్టర్ల వేలం

మాచారెడ్డి, ఫిబ్రవరి 14: మండలంలోని వీరహన్‌మాన్ ఆలయ కాంప్లెక్స్‌లోని 18 షట్టర్లకు దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ ఆధ్వర్యంలో బుధవారం వేలం నిర్వహించారు. తొమ్మిది షాపులను వ్యాపారులు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా అధికారిణి సుప్రియ మాట్లాడుతూ.. రెండేండ్ల కాలానికి అద్దె ప్రాతిపదికన షట్టర్లను వేలం ద్వారా కేటాయించినట్లు తెలిపారు. మిగితా షాపులకు ఈ నెల 20లోపు వేలం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో పరిశీలకురాలు కమల, ఇన్‌చార్జి ఈవో ప్రభురామచంద్రం, ఎస్సై శ్రీనివాస్ గౌడ్, ఆర్ఐ మాలిక్, దేవాదాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని బాధిత కుటుంబం వినతి..

హనుమాన్ ఆలయానికి తమ కుటుంబ సభ్యులు 16 గుంటల భూమిని విరాళంగా ఇస్తే, తమకు తెలియకుండా గతంలో పనిచేసిన ఆలయ కమిటీ చైర్మన్ రెండు ఎకరాలను ఆలయం పేరిట రిజిస్ట్రేషన్ చేయించారని గంధం నర్సింహులు-కల్పన దంపతులు తెలిపారు. తమకు న్యాయం చేయాలని ఆలయ అధికారులకు విన్నవించారు. భూ వివాదం కోర్టులో ఉన్నందున అక్కడే తేల్చుకోవాలని అధికారులు బాధితులకు సూచించారు.

ఆర్టీసీ సిబ్బందికి అవార్డుల ప్రదానం

ప్రశంసాపత్రాలతో ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌లు

బాన్సువాడ టౌన్, ఫిబ్రవరి 14: పట్టణంలోని ఆర్టీసీ బస్‌డిపోలో బుధవారం రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఉత్తమ ఉద్యోగులకు సీఐ కృష్ణ చేతులమీదుగా అవార్డులను అందజేశారు. డ్రైవర్లు ఎస్‌కే అలీం, లోక్‌పతి, రవీందర్, కండక్టర్లు మధు, సుధాకర్, మెకానిక్‌లు శేఖర్‌రెడ్డి, దుర్గయ్యకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ సరితా దేవి, ఆర్టీసీ సీఐ బన్సీలాల్, ఎంఎఫ్ కిష్టయ్య, విజిలెన్స్ అధికారి ఆగయ్య, డిపో కార్యాలయ ఇన్‌చార్జి బస్వంత్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీస్ అధికారులు

బీబీపేట్, ఫిబ్రవరి 14: మండలంలోని జనగామ-బీబీపేట రోడ్డులో సీఐ సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్‌రూల్స్ పాటించాలన్నారు. అనంతరం స్థానిక పోలీస్‌స్టేషన్‌ను సీఐ సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట ఎస్సై ప్రభాకర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఘనంగా వసంత పంచమి

- అక్షరాభ్యాసాలు
- సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు

వసంత పంచమి వేడుకలను జిల్లా వ్యాప్తంగా బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో సరస్వతీ అమ్మవారికి విశేష పూజలు కొనసాగాయి. పాఠశాలల్లో చదువుల తల్లిని పూజించారు. పలుచోట్ల ఆలయాలతోపాటు విద్యాసంస్థల్లో అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి.

-'నమస్తే' యంత్రాంగం, ఫిబ్రవరి 14

లింగారెడ్డిపేట్ ప్రాథమిక పాఠశాలలో సరస్వతీమాత విగ్రహానికి పూజలు చేస్తున్న విద్యార్థులు

నెమ్లి సాయిబాబా ఆలయంలో అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

రామారెడ్డిలో సరస్వతీ మాతకు పూజలు చేస్తున్న ఓం యూత్ సభ్యులు

ఎల్లారెడ్డిలోని మౌలాన్‌ఖేడ్ వీరభద్రస్వామి ఆలయం నుంచి పల్లకీసేవ నిర్వహిస్తున్న భక్తులు

మహ్మద్‌నగర్ ఉన్నత పాఠశాలలో సరస్వతీ మాతకు పూజలు చేస్తున్న నాయకులు, ఉపాధ్యాయులు

కామారెడ్డిలోని ప్రైవేట్ పాఠశాలలో అక్షరాభ్యాసం

భిక్కనూరులో ..

కస్తూర్బా పాఠశాల తనిఖీ

దోమకొండ, ఫిబ్రవరి 14: మండలంలోని సీతారాంపల్లి కేజీబీవీని జడ్పీటీసీ తిర్మల్‌గౌడ్ బుధవారం తనిఖీ చేశారు. టీచర్ల నుంచి ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేయడంతో డీఈవో రాజుతో మాట్లాడారు. పాఠశాలల్లో ఇలాంటి సమస్యలు రాకుండా చూడాలన్నారు. ఉపాధ్యాయులు కలిసిమెలిసి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం కృషి చేయాలన్నారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ నాంపల్లి, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మమత ఉన్నారు.

కేజీబీవీ ప్రత్యేకాధికారిణితో మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యుడు తిర్మల్‌గౌడ్

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

బీబీపేట్, ఫిబ్రవరి 14: మండలకేంద్రంలోని నగరేశ్వర మందిరంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణానికి బుధవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

నస్రుల్లాబాద్, ఫిబ్రవరి 14: రెవెన్యూ, పోలీస్ శాఖలో బదిలీపై వచ్చిన పలువురు అధికారులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నస్రుల్లాబాద్ తహసీల్దార్‌గా ప్రవీణ్ విధుల్లో చేరారు. ఇక్కడ పనిచేసిన రాజు నిర్మల్ జిల్లాకు బదిలీపై వెళ్లగా, ఆయన స్థానంలో నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ డీఏవోగా పనిచేసిన ప్రవీణ్‌ను నియమించారు.

నస్రుల్లాబాద్ ఎంపీడీవోగా లీలావతి..

నస్రుల్లాబాద్ ఎంపీడీవోగా లీలావతి బాధ్యతలు స్వీకరించారు. స్థానిక అధికారి సుబ్రహ్మణ్యం మెదక్ జిల్లాకు బదిలీ కాగా, నిజామాబాద్ జిల్లా చందూర్ నుంచి లీలావతి వచ్చారు.

బీర్కూర్‌కు భారతి..

బీర్కూర్ ఎంపీడీవోగా భారతి విధుల్లో చేరారు. ఆమెకు కార్యాలయ సిబ్బంది, జీపీ కార్యదర్శులు అభినందనలు తెలిపారు.

మాచారెడ్డికి గోపీబాబు..

మాచారెడ్డి, ఫిబ్రవరి 14: మాచారెడ్డి ఎంపీడీవోగా గోపీబాబు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన బాలకృష్ణ నిజామాబాద్ జిల్లాకు బదిలీకాగా, ఆయన స్థానంలో డిచ్‌పల్లి నుంచి గోపీబాబు వచ్చారు. ఈ సందర్భంగా ఆయనను కార్యాలయ సిబ్బంది సత్కరించారు.

రాంజంపేట్‌కు రాజేశం..

రాజంపేట్, ఫిబ్రవరి 14: రాజంపేట ఎంపీడీవోగా కే రాజేశం బాధ్యతలు సీకరించారు. ఇక్కడ పనిచేసిన బాలకిషన్‌ను నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలానికి బదిలీ చేయగా, ఆయన స్థానంలో ఏర్గట్ల నుంచి ఎంపీడీవోగా రాజేశం వచ్చారు.

నిజాంసాగర్‌కు గంగాధర్..

నిజాంసాగర్, ఫిబ్రవరి14: నిజాంసాగర్ ఎంపీడీవోగా గంగాధర్ ఉద్యోగ బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీవోగా విధులు నిర్వహించిన నాగేశ్వర్ మెదక్ జిల్లాకు బదిలీపై వెళ్లారు. కార్యాలయ సిబ్బంది తురబ్‌తో పాటు కంప్యూటర్ ఆపరేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

గాంధారికి రాజేశ్వర్..

గాంధారి, ఫిబ్రవరి 14: గాంధారి ఎంపీడీవోగా రాజేశ్వర్ బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన సతీశ్‌కుమార్ బదిలీపై నిజామాబాద్‌కు వెళ్లారు. రాజేశ్వర్‌కు ఎంపీవో రాజ్‌కిరణ్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ దేవారావు, శరత్, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి నాగరాజు ఘనంగా సన్మానించారు.

బిచ్కుంద ఎస్సైగా మోహన్ రెడ్డి..

బిచ్కుంద, ఫిబ్రవరి14: బిచ్కుంద ఎస్సైగా మోహన్‌రెడ్డి బాధ్యతలను స్వీకరించారు. ఆయన సిద్దిపేట కమిషనరేట్ సీసీఆర్‌బీ నుంచి బదిలీపై వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహించిన మురళి వీఆర్‌కు బదిలీ అయ్యారు.

పుల్వామా అమరులకు నివాళి

వొడ్డేపల్లి పాఠశాలలో నివాళులర్పిస్తున్న విద్యార్థులు,ఉపాధ్యాయులు

రామారెడ్డిలో నివాళులర్పిస్తున్న ఉదయం 5:30 బ్యాచ్ సభ్యులు

నిజాంసాగర్/ రామారెడ్డి, ఫిబ్రవరి14: పుల్వామా దాడిలో వీరమరణం పొందిన సైనికులకు బుధవారం పలువురు నివాళులర్పించారు. నిజాంసాగర్ మండలం వొడ్డేపల్లి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో సైనికుల ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. సైనికులకు జోహార్లు అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం లక్ష్మణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. రామారెడ్డి పాఠశాల ఆవరణలో ఉదయం 5:30 బ్యాచ్ ఆధ్వర్యంలో పుల్వామా అమరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో బ్యాచ్ సభ్యులు గుర్జకుంట స్వామి, ప్రవీణ్, పడిగెల శ్రీనివాస్, నోముల సందీప్, సౌడం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో చిన్నారులకు అన్నప్రాసన

ఎల్లారెడ్డి రూరల్, ఫిబ్రవరి 14: మండలంలోని అన్నాసాగర్ గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సీడీపీవో సరిత అధ్వర్యంలో చిన్నారులకు బుధవారం అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమాలను నిర్వహించారు. కేంద్రం పరిధిలోని ఒకరికి అన్నప్రాసన, ముగ్గురు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అంగన్‌వాడీ కేంద్రాలు చిన్నారులకు ప్రీ స్కూల్ వాతావరణాన్ని అలవాటు చేస్తాయని ఆమె అన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు హారతి, స్వరూపారాణి, ఈశ్వరీబాయి, అంగన్వాడీ టీచర్ దుర్గ, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులతో అక్షరాభ్యాసం చేయిస్తున్న సీడీపీవో సరిత

సన్మానం

ఎల్లారెడ్డి రూరల్/ నిజాంసాగర్/ రామారెడ్డి, ఫిబ్రవరి 14: బదిలీపై వెళ్తున్న ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్‌ను మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, వైస్ చైర్‌పర్సన్ ముత్యాల సుజాతతోపాటు కౌన్సిలర్లు బుధవారం శాలువా కప్పి, పూలమాల వేసి సత్కరించారు. నిజాంసాగర్ ఎస్సై సుధాకర్‌ను మాగి గ్రామ మాజీ సర్పంచ్ అంజయ్య, నాయకులు రాజం సాయిలు, గంగారాం సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రామారెడ్డి ఎస్సై విజయ్‌కొండ, కామారెడ్డి రూరల్ సీఐ రామన్‌ను బుధవారం బీజేపీ రామారెడ్డి గ్రామశాఖ అధ్యక్షుడు అంబాయి దేవీదాస్ తదితరులు సత్కరించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319437-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

స్పెల్ విజార్డ్‌లో గాంధారి విద్యార్థిని ప్రతిభ

పావనికి సర్టిఫికెట్‌ను అందజేస్తున్న డీఈవో రాజు

గాంధారి, ఫిబ్రవరి 14: జిల్లా స్థాయి ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన స్పెల్ విజార్డ్ పోటీలో గాంధారి ఉన్నత పాఠశాల విద్యార్థిని నీల పావని ప్రథమ స్థానం సాధించింది. కామారెడ్డిలో నిర్వహించిన పోటీలో ప్రతిభ చూపడంతో ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. డీఈవో రాజు అభినందించి ప్రశంసాపత్రం అందజేశారు. విద్యార్థినిని హెచ్ఎం వెంకటేశ్వర్‌గౌడ్, గైడ్ టీచర్ మన్సూర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

నేడు సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు

నిజాంసాగర్, ఫిబ్రవరి14: సేవాలాల్ మహరాజ్ 285వ జయంతి వేడుకలను నిజాంసాగర్‌లో గురువారం నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల బాధ్యుడు సవాయిసింగ్ తెలిపారు. వేడుకల కోసం మండల కేంద్రంలోని వారాంతపు సంత నిర్వహించే ప్రదేశాన్ని పరిశీలించారు. అ నంతరం మాట్లాడుతూ.. వేడుకలకు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు హాజరవుతారని తెలిపారు. ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమాలకు గిరిజనులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. గిరిజన సంఘం నాయకులు సంతోష్, రాము రాథోడ్, బలరాం, జగ్మల్, గంగా రాం, మోతీలాల్, ధన్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

వేడుకల కోసం స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్టీ సెల్ నాయకులు

హైదరాబాద్‌కు తరలిన కానిస్టేబుల్ అభ్యర్థులు

అభ్యర్థులకు సూచనలు ఇస్తున్న సీఐ నరేశ్

బిచ్కుంద, ఫిబ్రవరి 14: గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహించిన కానిస్టేబుల్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు బుధవారం హైదరాబాద్‌కు తరలివెళ్లారు. జుక్కల్ నియోజకవర్గం నుంచి 71 మంది అభ్యర్థులు ఎంపికయ్యారని, వీరందరికీ హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో సీఎం రేవంత్‌రెడ్డి ఆర్డర్ కాపీలను అందజేస్తారని బిచ్కుంద ఎస్సై మురళి తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు సీఐ నరేశ్ పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాండురంగ్, శోభ పాల్గొన్నారు.

తహసీల్ కార్యాలయం తనిఖీ

పెద్ద కొడప్‌గల్, ఫిబ్రవరి 14: పెద్దకొడప్‌గల్ తహసీల్ కార్యాలయాన్ని ఆర్డీవో భుజంగరావు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని రికార్డులు, కంప్యూటర్లలో భూముల వివరాలను పరిశీలించారు. రిజిస్ట్రేషన్ల వివరాలను తహసీల్దార్ దశరథ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగులు సమయపాలన పాటించాలన్నారు. గిర్దావర్ పండరి, సిబ్బంది ఉన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న ఆర్డీవో భుజంగరావు

అవగాహన కల్పిస్తున్న ఏఈవో మధు

ఈ-కేవైసీ అప్‌డేట్ చేసుకోవాలి

నిజాంసాగర్/పిట్లం, ఫిబ్రవరి 14: రైతులు త్వరగా ఈ-కేవైసీ అప్‌డేట్ చేసుకోవాలని ఏఈవో మధు సూచించారు. మహ్మద్‌నగర్ మండలంలోని కొమలంచ గ్రామంలో బుధవారం ఆయన రైతులతో మాట్లాడారు. ఉమ్మడి నిజాంసాగర్ మండలంలో ఇప్పటి వరకు 92 శాతం మంది రైతులు మాత్రమే ఈ-కేవైసీ అప్‌డేట్ చేయించుకున్నారని తెలిపారు. మిగిలిన వారు కూడా త్వరగా చేయించుకోవాలన్నారు. అనంతరం పొలాలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. పిట్లం మండలంలోని అల్లాపూర్ గ్రామ రైతులకు ఏఈవో సురేశ్ ఈ-కేవైసీపై అవగాహన కల్పించారు. పీఎం కిసాన్ నిధుల కోసం రైతులు తప్పకుండా ఈ-కేవైసీ నమోదు చేయించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మశ్నారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

శిశుమందిర్‌కు మైక్‌సెట్ అందజేత

పిట్లం, ఫిబ్రవరి 14: మండలకేంద్రంలోని శిశుమందిర్ పాఠశాలకు రూ.20వేల విలువ చేసే కార్డ్‌లెస్ మైక్ సెట్‌ను పూర్వ విద్యార్థులు బుధవారం అందజేశారు. కుమ్మరి జితేందర్‌తో కలిసి పాఠశాల నిర్వాహకులకు అందజేసిన అనంతరం మాట్లాడుతూ.. పాఠశాలలో నిర్వహించే కార్యక్రమాలకు ఉపయోగకరంగా ఉంటుందని స్పీకర్‌ను అందజేసినట్లు తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

పిట్లం, ఫిబ్రవరి 14: మండలకేంద్రంలో బుధవారం ఉదయం ఓ గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతిచెందినట్లు ఎస్సై నీరేశ్ తెలిపారు. ఆయన తెలిపిన ప్రకారం.. మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పక్కన ఓ వ్యక్తి మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. మృతుడి వద్ద ఎలాంటి వివరాలు లభ్యం కాలేదని, అనుమానాస్పద స్థితిలో మృతిచెందినట్లు గుర్తించామని ఎస్సై తెలిపారు.

విచారణ చేపడుతున్న ఎస్సై నీరేశ్

సీసీ రోడ్డు పనులకు భూమిపూజ

బిచ్కుంద, ఫిబ్రవరి 14: మండలంలోని చిన్న దేవాడ గ్రామంలో సీసీ రోడ్డు పనులను పుల్కల్ సొసైటీ మాజీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి బుధవారం భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూ.పది లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో పనులు చేపడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కమల్ కిశోర్ భట్టాడ్, నాగ్‌నాథ్, పీసీసీ డెలిగేట్ విఠల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గంగాధర్, ఎంపీటీసీ సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

గున్కుల్‌లో..

గున్కుల్‌లో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న నాయకులు

నిజాంసాగర్, ఫిబ్రవరి14: మహ్మద్‌నగర్ మండలంలోని గున్కుల్ గ్రామంలో సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, నాయకుడు గంగి రమేశ్ బుధవారం ప్రారంభించారు. గ్రామాభివృద్ధి కోసం ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు రూ.ఐదు లక్షల నిధులను మంజూరు చేయడంతో గ్రామంలోని ఓ కాలనీలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించామని వారు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సాయాగౌడ్, కాశీరెడ్డి, దుర్గయ్య, ఎల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య శ్రీరాముని ప్రసాదం పంపిణీ

గాంధారి, ఫిబ్రవరి 14: అయోధ్య శ్రీరాముని ప్రసాదాన్ని గాంధారిలో బీజేపీ నాయకుడు పైడి ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పంపిణీ చేశారు. జనవరి 22వ తేదీన శ్రీరాముని పట్టాభిషేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినందుకు ఆయన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రసాదాన్ని అందజేశారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

నిజాంసాగర్, ఫిబ్రవరి 14: మండలంలోని అచ్చంపేట గ్రామంలో దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. గౌడ సంఘం ఆధ్వర్యంలో బుధవారం జలాభిషేకం, హోమం నిర్వహించగా.. గురువారం విగ్రహ ప్రతిష్ఠాపన ఉంటుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. వేద పండితుడు సంజీవ్‌రావుతోపాటు గౌడ సంఘం సభ్యులు కిష్టాగౌడ్, మొగులాగౌడ్, అంజాగౌడ్, సురేశ్‌గౌడ్, సుభాష్‌గౌడ్ దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

అభిషేకం నిర్వహిస్తున్న భక్తులు

అయ్యప్ప ఆలయ వార్షికోత్సవం

ఎల్లారెడ్డి, ఫిబ్రవరి 14: పట్టణంలోని శ్రీ అయ్యప్ప ఆలయ ఎనిమిదో వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు, హోమం తదితర కార్యక్రమాలను చేపట్టారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో చంద్రం గురుస్వామి, స్వాములు శ్రీనివాస్, కృష్ణారెడ్డి, రాజేందర్, ఈశ్వర్ గౌడ్, అరవింద్‌తోపాటు పలువురు వ్యాపారులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.